UN Information Centre
New Delhi

From Wonder, Wisdom
Heartfulness Education Trust

Shri Ram Chandra Mission

United Nations Information Centre for India and Bhutan,
Shri Ram Chandra Mission and
Heartfulness Education Trust
invite you to participate in

# THE ALL INDIA ESSAY WRITING EVENT -2018.

## TOPICS

Category I – Classes 9 To 12 (Word Limit – 600)

**There is a wisdom of the head, and a wisdom of the heart - Charles Dickens**

"మేధకు ఉన్న వివేకం ఒకటైతే, హృదయానికి ఉన్న వివేకం మరొకటి" - చార్లెస్ డికెన్స్

Scanned with CamScanner

# Shri Ram Chandra Mission®

ప్రిన్సిపాల్/డీన్, BVRICE, B.V.RAJU college. 05 జూన్ 2018

విషయం: అఖిల భారత వ్యాస రచన కార్యక్రమం 2018

గౌరవనీయులైన సర్/మేడమ్,

ప్రతీ సంవత్సరం, యునైటెడ్ నేషన్స్ ఇనఫర్మేషన్ సెంటర్ ఫర్ ఇండియా అండ్ భూటాన్ భాగస్వామ్యంతో, ఎంతో విశాల దృక్పథంతో చురుకుగా పాల్గొనే మీ వంటి విద్యాసంస్థల సహకారంతో, శ్రీ రామచంద్ర మిషన్ అఖిల భారత వ్యాస రచన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. మేము హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ తో కలిసి యువతను మెప్పించేలా కార్యక్రమాలను జరుపుతున్నాం. ఈ వ్యాసరచనతో పాటుగా, హృదయం ఆధారంగా చేపట్టిన ధ్యాన పద్ధతితో ప్రేమ, సామరస్యం పెంపొందిన అనుకూల వాతావరణంలో విద్యార్థులు అభ్యసించుట కోసం ఉపాధ్యాయులకు అధ్యాపకులకు అటువంటి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. మీరు వీటిని సమాచార పత్రంలో గమనించగలరు.

యువతను తీర్చిదిద్దడానికి, దేశ భవిష్యత్తుకు పునాది వేయడానికి మీ వంటి విద్యాసంస్థలే ప్రాధమిక సాధనాలు. ఇటువంటి గొప్ప లక్ష్యంపై మీకున్న నిబద్ధతను అభినందించడానికి, కృతజ్ఞతలు తెలుపడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నాం. ఆత్మావలోకనం చేసుకుంటూ ముఖ్యంగా ఆత్మ వికాసం, అంతరంగ మార్పును గురించిన విషయాలపై వ్యక్తం చేయమని యువతను ఈ వ్యాసరచన కార్యక్రమం ఆహ్వానిస్తోంది. బహు జాగ్రత్తగా ఎంపిక చేసిన ఈ విషయాలు ఆధునిక విద్య కోరే జటిలమైన అవసరాల నుండి విద్యార్థులు కొంత సమయం తీసుకొని జీవితార్థాలను లోతుగా ఆలోచించే అవకాశాన్ని కల్పిస్తాయి. భౌతిక మానసిక సమర్థతలతో పాటుగా ఆత్మపరిశీలన,ఆత్మావలోకనం చేసుకొనుటకు స్ఫూర్తిని పెంపొందించాలనేదే మా ఈ చిరు ప్రయత్నం. మీ విద్యాసంస్థను ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానిస్తున్నాం. తద్వారా దేశవ్యాప్తంగా ఇదే ఆలోచనా దోరణి కలిగిన విద్యాసంస్థలతో చేతులు కలపాలని ఆహ్వానిస్తున్నాం. దయచేసి,మా ప్రతినిధికి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఇతర వివరాలను మీ ముందుంచే అవకాశాన్ని కల్పించమని అభ్యర్థిస్తున్నాం.

మీరు www.sahajmarg.org/essay-event ను సంప్రదించవచ్చు లేదా ఏదేని స్పష్టీకరణ/సూచనల కోసం essayevent@srcm.org కి మెయిల్ చేయవచ్చు.

ధన్యవాదాలతో, శుభాభినందనలతో,

నిర్వాహకులు

అఖిల భారత వ్యాస రచన కార్యక్రమం 2018

జతపరచినవి : 1) కార్యక్రమానికి సంబంధించిన వివరాల అనుబంధం 2) నోటీసు బోర్డు కోసం పోస్టరు 3) పాల్గొనే వారి వివరాల పత్రం 4) పాల్గొనేవారి జాబితా

**ముఖ్య గమనిక : దయచేసి మీ సంస్థ వ్యాసాలను మా నియమిత ప్రతినిధికి అందచేసేలా చూడాలని మా మనవి. వీటిని మా చెన్నై హెడ్ క్వార్టర్స్ కు లేదా ఇతర చిరునామాకు పంపరాదని మా విన్నపం.**

President: Shri Kamlesh D. Patel • Email: info@srcm.org
Babuji Memorial Ashram, Shri Ram Chandra Mission Road, Manapakkam, Chennai 600 125, India
Toll Free: 18001037726 • www.sahajmarg.org

Scanned with CamScanner

UN Information Centre
New Delhi

From Wonder, Wisdom
Heartfulness Education Trust

Shri Ram Chandra Mission

యునైటెడ్ నేషన్స్ ఇన్ ఫర్మేషన్ సెంటర్ ఫర్ ఇండియా అండ్ భూటాన్,

శ్రీ రామచంద్ర మిషన్,

ది హార్ట్ ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్

మీరందరూ పాల్గొనాలని ఆహ్వానిస్తూ

# అఖిల భారత వ్యాస రచన కార్యక్రమం - 2018

## అంశాలు

విభాగం I : 9 - 12 తరగతులకు (పదాల పరిమితి 600)

"మేధకు ఉన్న వివేకం ఒకటైతే, హృదయానికి ఉన్న వివేకం మరొకటి" - చార్లెస్ డికెన్స్

**"There is a wisdom of the head, and a wisdom of the heart" - Charles Dickens**

---

విభాగం II : యుజి & పీజి (పదాల పరిమితి - 750) వయసు పరిమితి < 28సంవత్సరాలు

"తర్కంతో నిండిపోయిన మనస్సు వాడియైన అంచులు గల కత్తితో సమానం. అది పట్టే చేయి నెత్తురు కార్చుట తథ్యం"

-రబీంద్రనాథ్ ఠాగూర్

**"A mind all logic is like a knife all blade. It makes the hand bleed that uses it" - Rabindranath Tagore**

సమర్పించవలసిన ఆఖరు తేదీ : 12 ఆగస్టు 2018

మార్గదర్శకాలు, వివరాల కోసం

http://www.sahajmarg.org/essay-event ను చూడండి లేదా essayevent@srcm.org కి మెయిల్ చేయండి

### పాల్గొనే వారి కోసం మార్గదర్శకాలు

1 దయచేసి మీ సంస్థ వ్యాసరచన సమన్వయ కర్తను సంప్రదించి, భాషను ఎంపిక చేసుకోండి

2 మీ సంస్థ నిర్ణయించిన వ్యక్తికి మాత్రమే 12 ఆగస్టు లోపల అందచేయండి

3 వ్యాసాలను A4 కాగితంపై నలుపు లేదా నీలం సిరాతో వ్రాయడం లేదా ఏదైనా తెలుగు స్క్రిప్ట్ 12 పాయింట్ లో టైపు చేయండి

4 నిర్ణయించిన పాల్గొనే వారి వివరాల పత్రంను పూర్తి చేసి, మీ వ్యాసానికి జోడించండి

5 మీ వ్యాసం మీ ఆలోచనను ప్రతిబింబించాలి. పుస్తకాల లేదా ఇంటర్నెట్ నుండి నకలు చేసిన వ్యాసాలను పరిగణించరు

6 మీరు ఎంపిక చేసుకున్న విభాగం మరియు భాషకు పరిమితమై వ్యాసాన్ని రాయండి

7 ఎటువంటి చిత్ర నమూనాలు/బొమ్మలు గీయకండి

### ప్రతి విభాగంలోని బహుమతులు

1 జాతీయ స్థాయి హిందీ మరియు ఆంగ్ల భాషల్లో ఉత్తమమైన పది వ్యాసాలు

2 రాష్ట్ర స్థాయి ఆంగ్ల హిందీ భాషలకు అదనంగా ప్రాంతీయ భాషల్లో ఉత్తమమైన పది వ్యాసాలు

3 సంస్థ స్థాయి ప్రతి భాషలోనూ ఉత్తమ రెండు వ్యాసాలు

4 యోగ్యతా పత్రం పాల్గొన్న వారందరికి

అన్ని బహుమతుల తుది నిర్ణయం మూల్యనిర్ధారణ కమిటీది

ఈ సమాచారం ఆంగ్ల నోటీస్ కు అనువాదం

Scanned with CamScanner